మలక్‌పేట పట్టన్ దయానంద్‌నగర్ కాలనీలోని శ్రీహరిహర మైసమ్మ క్షేత్రం ఆలయంలో అమ్మవారు

దుర్గాదేవి అలంకరణలో దర్శనం ఇచ్చిన మోహన్‌నగర్ చిత్తారమ్మ

సైదాబాద్ మాతామైదాన్‌లో కొలువైన విజయదుర్గాదేవి ఆలయంలో అమ్మవారు

కొత్తపేట ప్రసన్న మహంకాళి దేవాలయంలో మహాగౌరీదేవి రూపంలో అమ్మవారు

శ్రీసాయినగర్‌కాలనీలోని దుర్గాదేవి దేవాలయంలో మహాచండీ రూపంలో అమ్మవారిని అలంకరించిన దృశ్యం

జగన్మాతా.. పాహిమాం..

శ్రీ మహా చండీ దేవి అలంకరణలో ఆదిపరాశక్తి ప్రత్యంగిరా దేవి

ఎల్బీనగర్, అక్టోబర్ 7: ఎల్బీనగర్, మహేశ్వరం, మలక్‌పేట నియోజకవర్గాల వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రోత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. మోహన్ నగర్ చిత్తారమ్మ దేవాలయంలో దుర్గాదేవి రూపంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రేణుకా ఎల్లమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపేట ప్రసన్న మహంకాళి దేవాలయంలోని అమ్మవారిని మహాగౌరీదేవి అలంకారంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. నాగోలులోని మహంకాళి దేవాలయంలో బాలకృష్ణ శర్మ నేతృత్వంలో శ్రీచండీ శాక్తా మండల్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారి మండపంలో స్కందమాత దేవి అలంకారంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. నిత్య హోమాలతో పాటు నిత్య అన్నప్రసాద వితరణ జరుగుతోంది. న్యూ నాగోలు కాలనీలో రమేశ్ పంతులు ఆధ్వర్యంలో హోమాలు నిర్వహించారు.

మన్సూరాబాద్: మన్సూరాబాద్ డివిజన్ పరిధి సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని స్వయంభూ పోచమ్మ దేవి దేవాలయంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను మాజీ కార్పొరేటర్, ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో భక్తి, శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఐదో రోజు అమ్మవారిని లలితాదేవి రూపంలో అలంకరించారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి శంకరయ్య, కొప్పుల ఉపేందర్‌రెడ్డి, రాజేందర్, అమర్ నాథ్‌గౌడ్, నాంపల్లి శ్రీకాంత్ తదతరులు పాల్గొన్నారు.

నాగోల్, మమతానగర్ కాలనీలో నిర్వహిస్తున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉప్పల శ్రీనివాస్‌గుప్తాకు జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగేందర్‌గౌడ్, ప్రవీణ్‌గుప్తా, రాము, రాజు పాల్గొన్నారు.

సైదాబాద్: సైదాబాద్ కురుమ బస్తీలోని మైతామైదాన్‌లో కొలువైన శ్రీవిజయదుర్గాదేవి ఆలయంలో, మలక్‌పేట పట్టన్ దయానంద్‌నగర్ కాలనీలోని శ్రీహరిహర మైసమ్మ క్షేత్రం ఆలయంలో, సైదాబాద్ హనుమాన్ మఠంలో ఏర్పాటు చేసిన మండపంలో, సైదాబాద్ పూసలబస్తీలోని శివాంజనేయస్వామి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

మలక్‌పేట: దిల్‌సుఖ్‌నగర్‌లోని జై మాతాది అసోసియేషన్ మాత మండపంలో సోమవారం అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారికి బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ ఆవుల ప్రవీణ్‌యాదవ్, శివ, రఘు, నవీన్, నర్సింగ్ తదితరులు సామూహిక కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హయత్‌నగర్: హయత్‌నగర్ డివిజన్‌లోని భూలక్ష్మి నగర్ కాలనీలో దుర్గమాతకు స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు సురేష్, వెంకట్‌రెడ్డి, అరుణ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఆర్కేపురం: ఆర్కేపురంలోని కుర్తాళం పీఠం వారాహి సమేత ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి 18 రకాల విశేష అభిషేకం, అర్చనలు, హోమాలు నిర్వహించారు. మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో కుంకుమార్చన పూజలు చేశారు. సోమవారం అమ్మవారు మహాచండీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ సెక్రటరీ మునిపల్లె శ్రీనివాస్ విఠల్‌శర్మ, సువర్ణలత, హేమంత్, అరుణ పాల్గొన్నారు.

నాగోలు చండీ శాక్తా మండల్ ఆధ్వర్యంలో మహంకాళి దేవాలయం ప్రాంగణంలో నిర్వహిస్తున్న కుంకుమార్చన పూజల్లో పాల్గొన్న భక్తులు

హయత్‌నగర్ డివిజన్‌లోని భూలక్ష్మినగర్ కాలనీలో అమ్మవారిని దర్శించుకున్న కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి

సైదాబాద్ హనుమాన్ మఠంలో అమ్మవారి పూజలో పాల్గొన్న నగర మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్జీ, బీజేపీ నాయకులు

మమతానగర్ కాలనీలో అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తాకు జ్ఞాపికను అందజేస్తున్న కాలనీవాసులు

సరూర్‌నగర్ పంజాల అనిల్ కుమార్ కాలనీలో విజయ దుర్గా దేవాలయంలో చండీదేవి రూపంలో దర్శనమిచ్చిన అమ్మవారికి పూజలు నిర్వహిస్తున్న మహిళలు

దిల్‌సుఖ్‌నగర్‌లో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న బీజేపీ లీగల్ సెల్ కన్వీనర్ ఆవుల ప్రవీణ్‌యాదవ్, శివ, రఘు, నవీన్, నర్సింగ్ తదితరులు

సైదాబాద్ పూసలబస్తీలోని శివాంజనేయస్వామి ఆలయంలో మాతా జాగరణ్ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలు

ఆర్కేపురంలోని కుర్తాళం పీఠం వారాహి సమేత ప్రత్యంగిరా పరమేశ్వరి దేవాలయంలో కుంకుమార్చన పూజల్లో పాల్గొన్న మహిళలు

సీఆర్ ఎన్‌క్లేవ్‌లోని పోచమ్మ దేవాలయంలో సామూహిక కుంకుమార్చన.. చిత్రంలో మాజీ కార్పొరేటర్, ఆలయ కమిటీ చైర్మన్ కొప్పుల విఠల్‌రెడ్డి

పేదలకు సంక్షేమ ఫలాలు: ఎమ్మెల్యే బలాల

123 మంది లబ్ధిదారులకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అహ్మద్ బలాల

సైదాబాద్, అక్టోబర్ 7: పేదలకు సంక్షేమ ఫలాలు అందజేస్తున్నామని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల తెలిపారు. మలక్‌పేట నియోజకవర్గం పరిధిలోని షాదీముబారక్, కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు సోమవారం పాతబస్తీలోని ఫంజేషాలోని ఎమ్మెల్యే కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సైదాబాద్, అంబర్‌పేట మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో నివసించే 123 మంది లబ్ధిదారులకు రూ.1,23,14,000 విలువగల చెక్కులను అందజేశామని తెలిపారు. ఆడ పిల్లలు ఉన్న కుటుంబాలకు షాదీముబారక్, కల్యాణలక్ష్మి పథకాలు వరంలా ఉపయోగపడుతుందని చెప్పారు. అర్హులందరూ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్, అంబర్‌పేట మండలాలకు చెందిన రెవెన్యూ అధికారులు, ఎంఐఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల హక్కుల రక్షణ చట్టం తేవాలి

సైదాబాద్, అక్టోబర్ 7: న్యాయవాదులపై జరుగుతున్న దాడులను నిరోధించటానికి హక్కుల రక్షణ చట్టం తెచ్చేంతవరకు పోరాడుతామని హైకోర్టు న్యాయవాది రాపోలు భాస్కర్ అన్నారు. సోమవారం సైదాబాద్ కల్యాణ్‌నగర్ కాలనీలోని తన కార్యాయలంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 106 కోర్టులు ఉండగా, సుమారు 39వేల మంది న్యాయవాదులు పనిచేస్తున్నారని తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న న్యాయవాదుల పట్ల పోలీసులు, ఫిర్యాదుదారులు, బాధితులు అనుచితంగా ప్రవర్తిస్తున్న తీరు అత్యంత బాధకారంగా ఉంటుందన్నారు. న్యాయవాదులపై రోజు రోజుకు దాడులు పెరిగిపోయాయని, ఇప్పటికే అనేక మంది న్యాయవాదులపై జరిగిన దాడులే ఇందుకు నిదర్శనమన్నారు. కరీంనగర్ జిల్లా మంథనిలో న్యాయవాదుల దంపతుల హత్యతో మొదలుపెడితే ఇలా ఎన్నో దాడులు జరిగినా, ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోకపోవటంతో దాడులు పునరావృతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులపై హైకోర్టు న్యాయమూర్తి ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తీసుకెళ్లి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించటం జరిగిందన్నారు. న్యాయవాదులకు హక్కుల రక్షణకు చట్టం తెచ్చేంతవరకు పోరాడుతామని ఆయన పేర్కొన్నారు.

బతుకమ్మ ఆడుతున్న సైదాబాద్, ఐఎస్ సదన్ డివిజన్ల కార్పొరేటర్లు అరుణరవీందర్ రెడ్డి, జంగం శ్వేత తదితరులు

సైదాబాద్ హనుమాన్ మఠంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

మలక్‌పేట: మూసారాంబాగ్ శాలివాహననగర్‌లోని శాలివాహన మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే శ్రీరాం భద్రయ్య, లింగయ్య, డీఎస్‌పీలు సోమనాథం, సైదులు, ఏసీపీలు సుధాకర్, వీరయ్య, సీఐ సత్యనారాయణ, డాక్టర్ సతీశ్, భూలోకరావు తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్: ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎల్బీనగర్ డివిజన్ మహిళా పోలీసులు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య బతుకమ్మ ఉత్సవాలను పర్యవేక్షించారు. ఎల్బీనగర్ సీఐ వినోద్‌కుమార్, చైతన్యపురి, సరూర్‌నగర్ సీఐతో పాటు ఇతర సిబ్బంది పాల్గొనారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

మదర్ డెయిరీ అభివృద్ధిపై సీఎంతో చర్చిస్తా..

- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

హయత్‌నగర్, అక్టోబర్ 7: నార్ముల్ మదర్ డెయిరీ సంస్థను అభివృద్ధి పథకంలో తీసుకెళ్లడానికి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్చిస్తానని తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. హయత్‌నగర్‌లోని నార్ముల్ మదర్ డెయిరీ సంస్థ నూతన చైర్మన్‌గా ఎన్నికైన గుడిపాటి మధుసూదన్‌రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హాజరై చైర్మన్ మధుసూదన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మదర్ డెయిరీ సంస్థ పాలు, పాల ఉత్పత్తులు మార్కెట్‌లో అధికంగా విక్రయాలు జరిగేలా ఉద్యోగులు కూడా పనిచేయాలన్నారు. మదర్ డెయిరీ సంస్థపై ప్రత్యక్షంగా 60 వేల రైతుల కుటుంబాలు, 600 పైగా ఉద్యోగుల కుటుంబాలు ఆధారపడి ఉన్నాయని తెలిపారు. ఒకవేళ సంస్థకు నష్టాలు పెరిగి మూతపడితే వారందరి కుటుంబాలు రోడ్డున పడతాయని వివరించారు. ఈ విషయమై ఈనెల 10న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, సంస్థ చైర్మన్, పాలకవర్గ సభ్యులతో కలిసి సీఎం వద్దకు వెళ్లి మదర్ డెయిరీ సంస్థ అభివృద్ధికి, సంస్థలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ బెలిదె కృష్ణ, పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించాలి

మన్సూరాబాద్, అక్టోబర్ 7: ఆటోనగర్ మీదుగా పోచంపల్లికి వెళ్లే మార్గంలోని పాత పోచంపల్లి రోడ్డును పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం మల్కాజిగిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్‌కు కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి వినతిపత్రం సమర్పించారు. పాత పోచంపల్లి లింక్ రోడ్డును పునరుద్ధరించడంతో మన్సూరాబాద్ ప్రాంతం నుంచి వెళ్లే వాహనాలు నేరుగా ఔటర్ రింగ్‌రోడ్డుకు చేరుకుంటాయని ఎంపీకి కొప్పుల నర్సింహారెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అర్బన్ బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, నాయకులు కళ్లెం రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.